Regd. No. N. 45 M. 3813

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

102551

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ● స్వభాను చైత్ర బ॥ ౭ (౨౧-౪-౧౩౫౫ఫ) సోమవారము ● సంచిక ౯౬

బర్మాలో బ్రిటిషు సేనలు స్థానము మార్చుట

పూర్వపు బ్రిటిషు సైన్య ప్రదేశాలకు జపానీయ సైనికులు చేరగల్గుట,

[illegible]

బర్మా

[illegible]

టూనీసియా

[illegible]

రష్యా

[illegible]

పరిశిష్టములు

[illegible]

ఫిలిప్పీను

[illegible]

పసిఫిక్ ప్రదేశాలు

[illegible]

నిజాంరాష్ట్రాంధ్రమహాసభ

కార్యకారిణీసభ సమావేశము

హైదరాబాదు (దక్కన్)

[illegible]

రావిచెట్టు రంగారావు, కార్యదర్శి.

[illegible]

హైదరాబాదు నగరసంఘపు ఎన్నికలు

[illegible]

దశమాంధ్ర మహాసభ

అధ్యక్ష పదవికి

అన్ని విధాలా అర్హులు

శ్రీ కొండా వేంకట రంగారెడ్డిగారే

— [illegible] ప్రముఖులలో ఒకరు

— నిజాంరాష్ట్రీ జాగీరు ప్రజల [illegible].

— జాతీయవాది, న్యాయవాది [illegible].

— సరి క్రొత్త శాసనాదులను సిద్ధపరచుటలో సిద్ధహస్తుడు.

— [illegible] చట్టాలను సవరించుటలో మేటి.

అందుకనే

కొండా వెంకటరంగారెడ్డి గారికి

ఓటు ఇవ్వండి.

దశమాంధ్ర మహాసభ ఆహ్వాన సంఘమువారి పని

(స్వా.వి.) హైదరాబాదు దక్కన్, గరఖుర్దాదు ౧౩౫౫ఫ.

[illegible]

ఎన్నిక అగన్న ఎనిమిదవ వారము

ఈ అద్భుతమగు చిత్రమును చూచినవారెందరు రెండుమూడు పర్యాయములు మరల చూచుచున్నారు. చూచినవారందరు దీనిని మెచ్చుకొనుచున్నారు. ఇది [పంచోలీవారి] అద్భుతమగు మూకవ చిత్రమని చెప్పుచున్నారు.

కనుక చూడనివారు త్వరపడుడి. ఉత్తరుణమును పోగొట్టుకొనవలదు. తరువాత నిరాశ చెందెదరు.

ఈ చిత్రములో జమీందారు ఎంత కఠినహృదయుడో అతని కొడుకు అంత దయగలవాడును, జమీందారు బీదలను నాశనము చేయదలచిన కొడుకు [illegible] బీదలపై దయగలిగి, బీదలకొరకు త్యాగమును చేయుటలో [illegible].

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర చైత్ర బ॥ ౭ సోమవారము

ఇద్దూది బళ్లపంతుళ్ల స్థితి

ఇద్దూదిబడులపంతుళ్ళ స్థితినిగురించి మొఱలు వచ్చుచున్నవి. సాధారణముగా వారలకుండు కష్టములు నేటి ధరల పరిస్థితులచే మరింత ఎక్కువ బాధాకరములై నట్లున్నవి. ఇదివరలో బహమన్ నెల ౨౭ వ తేదినాటి ఈ పత్రిక సంచికలో ఇద్దూది బళ్ళపంతుళ్ళకు ఉన్నకష్టములను గురించి ఒకలేఖ ప్రకటితమై యుండెను. మరల ఇప్పుడు ఇదేసంచికలో స్థలాంతరమున ఇదేవిషయమును గురించి మరొకలేఖ ప్రకటితమైనది.

ఇద్దూది బడిపంతుళ్ళ స్థితి అటు ప్రభుత్వమువారి ఆదరణచేగాని ఇటు గ్రామజనుల ఆదరణచేగాని సంపూర్ణముగా బాగుపడినట్లు కనిపించదు. సాధారణముగా ఇద్దూదిబడిపంతుళ్ళకు ప్రభుత్వమువారు నెలకు రూ. ౧౦ ౹౦ వేతనమిచ్చుచున్నారు. ఈ రకపు బళ్ళను గురించిన నియమాలలో ప్రభుత్వమువారు కొంతవరకు ధనసహాయమునిచ్చినచో అంతే ధనసహాయము గ్రామ ప్రజలవల్లకూడ ఉపాధ్యాయునికి దొరకునని ఆశించియున్నారు. కాని మనరాష్ట్రములో విస్తృతపట్టిన దురదృష్టమువల్ల ఇద్దూది బడిపంతుళ్ళకు గ్రామజనులవల్ల సహాయము లభించుటలేదని మొఱలలో తెలియుచున్నది. గ్రామజనులను ఏదైన సహాయమును అర్థించినచో, వారలు తమ పిల్లలను బళ్ళకు పంపుట మానివేసెదరట. బడినడుపుకొనుటకు, యిల్లు, మొన్నగు పరికరముల విషయములో కూడ గ్రామ జనులనుండి సరిగా సహాయము చిక్కకపోవుటయేగాక వాటి విషయములో ఇద్దూదిబళ్ళ ఉపాధ్యాయులు వ్యక్తులవలన భయములకు పాత్రులగుచున్నారని ఒకరు మొఱపెట్టినారు. ఇవన్నియు ఉండగా ఉపాధ్యాయులలో కొందరిని ఒక గ్రామము నుండి ఇంకొక గ్రామానికి మార్చినపుడు ప్రయాణపు బత్తెమునుకూడ ఈ ఉపాధ్యాయులే భరించవలసి యున్నదట. ధరలు పెరిగిన ఈరోజులలో యింతభారమును ఈ ఉపాధ్యాయులు సత్యంతరములేక భరించవలసి వచ్చుచున్నది. ఈస్థితిలో వారల మనస్సులకు ఎట్టి ఆయాసముండునో, ఇది వారు విద్యనేర్పువిషయమున ఎట్టి లోపమును కలిగించునో గమనించదగును. ఇంతేగాక విచారించినచో, ఆపంతుళ్ళకున్న ఇతర ముఖ్యమైన కష్టములుకూడ తెలియవచ్చును.

మన రాష్ట్రములో విద్యావ్యాప్తి తక్కువగానున్నది. కావుననే వీలైనన్ని సులభసాధ్యముల చేతను విద్యావ్యాప్తికొరకు యత్నించవలసి యున్నది. జాగీరు ప్రదేశాలలో విద్యాసౌకర్యములను ఏర్పాటుచేయవలసి యున్నది. నిర్బంధ ప్రాథమిక విద్యను రాష్ట్రమందంతను ఏర్పాటుచేసిన భోగమే చాలును గాని, ఆభారమును ఈసంకటపు రోజులలో వహించుట కష్టమే కావచ్చును. అందుచే ఖాస్గీబళ్ళను, ఇద్దూదిబళ్ళను ఉన్నవాటిని సరిగా సాగునట్లు చూచుటయైనను ముఖ్యధర్మము. యుద్ధకాలమైనను చైనా మున్నగు దేశములలో ప్రజల విద్యకై పెట్టెడి కృషిని తగ్గించుటలేదు. మనముకూడ అదేవిధముగ సంకటకాలమని ప్రారంభమాలక, ఉన్నన్ని విద్యాసౌకర్యవ్యవస్థలనైనను శిథిలములు కాకుండ రక్షించుకొనినచో మనకనీసమైన ధర్మమును నెరవేర్చినవారల మగుదుము. అందుకై ప్రభుత్వమువారు సామాన్యముగా ఇప్పుడున్న ఇంటాదిబళ్ళను, ఇతరములైన ఖాస్గీబళ్ళను సంతోషముగా సాగుచుండుటకు ఇప్పుడున్న అభ్యంతరములేవో పూర్తిగా విచారించి వాటిని తొలగించుటకు పూనుకొనగలరని ఆశించుచున్నాము.

స్థానిక వార్తలు

ఈనిజాంరాష్ట్రమునకు పంపిణీచేసిన టైరులు, ట్యూబుల ప్రమాణము చాలతక్కువ. కావున యిను అవి చాలముఖ్యావసరమైనపనులకు ఉపయోగించబడు బండ్లయినగాని క్రొత్తటైరులను, ట్యూబులనుకొనుటకు అనుమతిపత్రములు ఇవ్వబడవని ౧౫ ఖుర్దాదునాటి ఒకప్రభుత్వప్రకటనలో తెలుపబడినది. కావున బండ్లుగలవారలు తమసొంతమోట్యూబులను, టైరులనువీలైనంతకాలముండునట్లు జాగ్రత్తగా వాడుకొనవలెననియు, జనులకుచాల ముఖ్యావసరములైనపనులచేయు బండ్లుగలవారలు టైర్లపూర్తిగాపాడుకాకపూర్వమే వాటిని బాగుచేయించుకొనవలెననియు, ఇట్లు బాగుచేయించుకొనుటకు అనుమతిపత్రములను కొం. రహాతమున్నైన యుత్తరవియు, ఆ జిల్లా కొం. రహాతముపై దరఖాస్తులను తనప్రాంతపు రేషనింగు ఆఫీసరును సంప్రదించవలెను నియు—ఆప్రభుత్వప్రకటనలో తెలుపబడినది.

... ...

హైదరాబాదునగరమునందలి ౧౯ ఠసమేగావాటే జిసులకే మాసనెలలకాలములనుగాను జేసిక్ కటంపనులు ఏప్రిల్ ౨౫వ తేదినుండి యివ్వబడును. అవి కావలసినవారలు తమప్రాంతపుపోలీసునిస్పెక్టరుగారికి మాటాచుల రిజిస్ట్రేషన్ సర్టిఫికేటుతో కూడ దరఖాస్తులను ఏప్రిల్ ౨౫వ తేదినుండి పంపుకొనవచ్చునని మరొక ప్రభుత్వప్రకటనలో తెలుపబడినది.

* * *

గతసోమవారము పూనాలో ... అఖిల భారత హిందూమహాసభయొక్క అధ్యక్షులగు వి. డి. సావర్కర్ గారి జన్మదినోత్సవము. ఆరోజున సావర్కర్ గారికి ఒక ధనపు సంచిని యిచ్చి సన్మానము చేయుటకై "సావర్కర్ సత్కారసమితి"యొక్క అధ్యక్షులగు గోపాలరావు ... గారు జిల్లాలలో సంచారము చేయగలరు.

* * *

వరంగల్లు ఆజంజాహీమిల్లులో పనిచేయు ... ప్రతినిధులు ... కళాసంస్థాపనము ఏప్రిలు ... నాగ వారాడు (ద క్కన్ ...) ... సంవత్సరనామ ... వార్త ... పత్రిక ... అని పెట్టబడెను.

* * *

నిజాంరాష్ట్ర ... ఆదరణత్రైమాసములో ... జిల్లాకొన్నిరికార్డులలో ... ఆకారణముచేత ... నిరాకరించు ... వారిచే ... జారీచేయబడెను.

* * *

శ్రీరామనవమి మహోత్సవము

(ఉ—ప) గౌలిగూడ ... ౧౭౩

... స్వభాను సం॥ చైత్ర ... శ్రీరామచంద్రమూర్తి ... రాత్రి ... నుండి ... బ్రహ్మశ్రీ ... మహోత్సవముగా జరుపబడెను. నవమినాడు శ్రీరామజననము ... ఉపన్యాసము ... శ్రీరామమందిరములో ౧౫౦౦ ౧౬౦౦ వరకు అన్నదానములు జరిగెను.

లాతూరు అల్లరుల విచారణ కమిటీ

ము. ఘు. వ. నిజాం ప్రభువుగారు ఇటీవల లాతూరులో జరిగిన అల్లరులనుగురించివిచారణచేయుటకై భూమ్యాదాయశాఖ సదర్ నాజింగారగు డి. జె. డబ్ల్యూ. లిల్లీ, ఐ.సి.యస్. గారిని న్యాయసదూరులగు అబ్దుల్ హమీదుఖాన్, హైకో. ని. యస్. గారిని దివాన్ బహద్దరు అరవముదయ్యంగారు యం. బి.ఇ. గారిని ఒకకమిటీగా ఏర్పరచినారు. లిల్లీగారు అధ్యక్షులుగ నుందురు.

ఈకమిటీవారికి (౧) ఇప్పుడు అమలులోనున్న శాసనముల ప్రకారము సాక్షులను పిలిపించి, వారలచే ప్రమాణముచేయించి వారలను పరీక్షించుటకు మాత్రమేగాక (౨) అసఫియా క్రిమినల్ ప్రొసీజర్ కోడులోని కోర్టుధిక్కారమును గురించిన ౧౦వ అధ్యాయములో చెప్పబడిన అధికారములను చెలాయించుటకును — అధికారమీయబడినది.

ఈకమిటీవారు విచారించవలసిన అంశాలు క్రిందివిధముగనుండును.

(౧) లాతూరులో ఇటీవల జరిగిన అల్లరులను వాటికారణములను గురించి విచారణచేయుట (౨) పోలీసులు తీసుకొనిన చర్యలు న్యాయమేనా, అప్పటిపరిస్థితులనుబట్టి అవసరమేనా అనుసంగతి తెల్పుట. (౩) గాయపడినవారల విషయంలోను చచ్చినవారల కొళ్ళముల విషయంలోను తగిన చర్య తీసుకొనబడెనాయను అంశమును తెలుపుట (౪) తగినసిఫారసులు చేయుట.

ఈకమిటీవారు ౧౫౨ ఖుర్దాదు ౧౦లోగా నివేదికను ప్రభుత్వమునకు సంపవలెను.

కమిటీవారు పరిస్థితుల జరిగినదానిని సాక్ష్యమును బహిరంగముగ సాధ్యమైనంతవరకు లాతూరులో ప్రారంభించుదురు, ఆవిచారణతో సంబంధముగల స్థానిక ప్రజలపక్షమున వారల వకీలు కార్యక్రమమును గమనించవచ్చును. వారలుసాక్షులను పరీక్షించుటకుగాని అడుగవలసినప్రశ్నలను చేయుటకుగాని వీలులేదు. కాని ఏసాక్షినిగాని అడుగవలసిన విషయమునుగురించి కమిటీవారికి సూచనచేయవచ్చును కార్యక్రమమంతయు ముగిసినతర్వాత కమిటీవారికి చెప్పుకొనవలసినదానిని దేనినిగాని చెప్పుకొనవచ్చును. కమిటీవారి సమావేశములను, కాలములను కమిటీవారే లాతూరులోను హైద్రాబాదులోను ప్రకటించగలరు.

ఏప్రిలు ౧౫వ తేదిన హైదరాబాదు పురపాలక సంఘముయొక్క సమావేశములో ఆసంఘమువారి ఉద్యోగములలోనున్న వారలకు యుద్ధ కారణముచే ధరలు హెచ్చినందుకై జీతములలోకూడ యిచ్చుచున్నఅలవెన్సులసరిచూచి దానికిబదులు యుద్ధానికిముందున్నదరలకు అనుగుణముగ మార్పులచేయుటకు సంఘముయొక్క విచారణ చేయుటకు ఒకఉపసంఘము నియమించబడెను. ఈసూచనను మొదట కృష్ణస్వామిముదిరాజుగారు ప్రతిపాదించిరి.

యస్టాబ్లిష్ మెంటు కమిటీయొక్క అమోదము లేకుండ పురపాలకసంఘముయొక్క అధికారులు క్రొత్తవారిని ఉద్యోగములలో నియోగించరాదని యు, ఒకవేళ అట్లునియోగించినచో, అది తాత్కాలికనియామకముగ భావించబడవలెనని యు ఒక తీర్మానము ఆమోదించబడెను.

ఆరోగ్యసమితియొక్క సభ్యులు పరిశీలనార్థము పంపాదముల నుచేయుటకొరకు ప్రతివారము సమావేశమగుచుండుటలేదని ఆక్షేపించిరి. అందుకు వాసుదేవనాయకుగారు తమకుపెట్రోలు దొరకుటలేదనిరి. అబ్దుల్ రహిమాన్ గారు లేచి శ్రద్ధయున్న చో రిక్షాలలోపోయి చూడవచ్చుననిరి.

పురపాలకసంఘమువారు ఏర్పాటుచేసిన కాలనీలలో కట్టించినయిండ్లలో ఉంటున్న పురపాలకసంఘపు ఉద్యోగులనుండి వసూలుచేయు షరతులలో కొన్నిమార్పు చేయబడెను.

పురపాలకసంఘమువారి పనినిగురించి ౧౯౪౧ ... యొక్క ౧౯౪౨ ... యొక్కయు నివేదిక ఆమోదించబడెను.

* * * *

గౌ. కలెక్టరు ... గారికోర్టులో ... ఇ. ఇ. ... ఎ. ని. ... గారు ఏప్రిలు ౧౫ ... హీరాలాల్ ... పై జరిగినట్లు కేసునకు సంబంధించి ... సాక్ష్యము ... ఆయుంజనను ... ఇ. ఇ. ... గారు ... కాని ... సాధారణమైనదిగా ... నిర్ణయించినవి. ... అనుమతించిరి.

(దక్కన్ క్రానికల్)

... ...

ము. ఘు. వ. నిజాంప్రభువుగారు ప్రైవేటుశాఖయందు ప్రియులగు గౌ. మేజర్ జనరల్ నవాబ్ ఖుస్రుజంగు బహద్దరుగారు హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషనుపై అధికారముకలిగియుండును. సదరుకార్పొరేషనుయొక్క మేనేజింగు డైరెక్టరుగనున్న నవాబు మెహిదినవాజ్ జంగు బహద్దరుగారు ప్రభుత్వకార్యదర్శిగ నుండగలరు.

... ...

దశమాంధ్ర మహాసభ

అపోహాలకు తావులేదు

దశమాంధ్రమహాసభ ప్రతినిధులలో కొందరికి మహాసభజరుగువిషయమున సందేహము కలిగినట్లు కొందరుపంపిన లేఖలవల్ల తెలియుచున్నది. "ఆహ్వానసంఘమువారు ఎందుకో ఎట్టిప్రకటనలు చేయక ఊరకున్నారు. పనులుజరుగుచున్నట్లు ప్రజలకు తెలిసినకేగదా ఉత్సాహ ముండును. ఇకపోవుటకేసాహస సందేహము పడుచున్నారు." కొన్ని లేఖలలోని విషయము లివి.

ఆహ్వానసంఘమువారి ప్రకటనలు లేనందునగాని లేక ఇతరకారణాలవల్లగాని మహాసభవిషయమున ప్రతినిధులు, దేశీయులు ఏమాత్రం సందేహపడ అవసరములేదు, ఇటీవలనే ఆహ్వానసంఘాధ్యక్షులు, కార్యదర్శిగారలతరఫున పత్రికాప్రకటన వెలువడినది. ఆహ్వానసంఘసభ సమావేశమై మహాసభ ఏర్పాట్లనుగురించియు, పనులుచురుకుగాను, త్వరితముగానుజరుపుటకై (౬)ఉపసంఘములు నియమింపబడినవి. మొన్న (౧౫)వ ఖుర్దాదు రోజున సమావేశమైనకార్యనిర్వాహకసభలో మహాసభ తేదులు ౧౫,౧౬,౧౭ వ తేదిగా నిర్ణయింపబడినవి. మహాసభ తప్పక నిర్ణీత తేదులలో జరుపుటకై కార్యకర్తలంతా ఎంతో పట్టుదలతోను ఉత్సాహముతోను పనులను సాగించుచున్నారు.

ఈవిషయమున ప్రతినిధులు ఏమాత్రము శంకించక, అపోహలకుతావీయక నిరుత్సాహమునుజెందక, ఆయాజిల్లాలలో అధ్యక్షులయెన్నికకై నిర్ణయించబడినసమావేశములను ఆయా ప్రతినిధులు తప్పకుండా జరిపి అధ్యక్షులు, స్థాయిసంఘసభ్యులయెన్నికలలో పాల్గొని తమకర్తవ్యమును నెరవేర్పగలరని ఆశించుచున్నాను.

మహబూబునగరంజిల్లా ప్రతినిధులు, అధ్యక్షుని యెన్నికకై నిర్ణయించబడినసమావేశమును ... ఖుర్దాదు ... జరుగునని ... చున్నాను.

మందుముల రామచంద్రరావు,
మహబూబునగరంజిల్లా కమిటీ అధ్యక్షుడు.

... ...

ఆహ్వానసంఘ సమావేశం

౧౭—౩—౫౨ తేదిన సమావేశమైన ఆహ్వాన సంఘ సమావేశమునందు ప్రతిగురువారము సాయంత్రము ౬ గంటలకు ఆహ్వానసంఘకార్యాలయమునందు ఆహ్వానసంఘ సమావేశము జరుపుటకై నిశ్చయింపబడినది. కావున ఈసమావేశములకు ప్రత్యేక ఆహ్వానములు లేకయే సభ్యులందరు హాజరగుటకు ప్రార్థించుచున్నాము. కార్యదర్శులు

... ...

మహాసభ అధ్యక్షతకు అభ్యర్థులు

దశమాంధ్ర మహాసభాధ్యక్షతకు, ప్రతిపాదింపబడిన శ్రీకొండా వేంకటరంగారెడ్డిగారు అడ్వొకేటు, శ్రీబద్దం ఎల్లారెడ్డిగారల పేర్లు నియమావళిలో నిరూపింపబడిన (౧౭ అ) సూత్రము ననుసరించి ప్రకటింపబడెను. నిర్ణీతకాలములో ఈ ఉభయ అభ్యర్థులలో ఎవ్వరును ఉపసంహరించుకొనలేదు.

నియమావళిలోని (౧౭ఈ) సూత్రముప్రకారము, శ్రీకొండావేంకటరంగారెడ్డి, శ్రీ బద్దం ఎల్లారెడ్డి గారల పేర్లును ఎన్నికలో పోటీకిపెట్టుటకై ప్రకటింపబడుచున్నవి. జిల్లాకమిటీలు నిర్ణీతతేదులలో ప్రతినిధుల సమావేశములయెన్నికలుజరిపించి, ఉభయ అభ్యర్థులలో ఎవ్వరికి ఎన్నిఓట్లులభించునో, అట్టి సంఖ్యలను మాకార్యాలయమునకు (౧౭ ఉ)నియమముప్రకారము (౨౭)వ ఖుర్దాదునకు పంపవలెనని కోరుచున్నాము.

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ కార్యాలయము, సుల్తాన్ బజారు, హైద్రాబాదు (దక్కన్).

విధేయులు
చిర్కోపల్లి రామచంద్రరావు,
కె. రామారెడ్డి,
కార్యదర్శులు.

దవిఖాన్నలో ... శాఖలకు ... హకీం హైదర్ ... గారు ... పనిచేయునట్లు ఏర్పాటు చేయబడినది.

... ...

హైదరాబాదుసంస్థాన హిందూప్రజా మండలి యొక్క కార్యసమితిసమావేశము ఏప్రిలు ౧౯,౨౦ తేదులలో పండిత నరసింహారావు గారి అధ్యక్షతన జరిగెను. ఇప్పుడు జైలులో శిక్ష అనుభవించుచున్నట్టి ఈమండలి ప్రధానకార్యదర్శియగు వై. డి. జోషి గారిని విడుదలచేయవలెననుతీర్మానమొకటి ఆమోదించబడెను. "రైతులనుండి భూమిపన్నులను వసూలుచేయుటలోఇప్పుడు ప్రభుత్వమువారవలంబించుచున్న పద్ధతినిమార్చవలెనని గౌలిగూడశాఖవారు సూచించినప్రణాళికపై చాలచర్చజరిగినతర్వాత, ఆ విషయములోమండలియొక్క యితరసంఘముల అభిప్రాయములనుకనుగొనవలెనని తీర్మానము చేయబడెను. మరియుసమితివారు సావర్కర్ సమితి పక్షమున సావర్కర్ జన్మదినోత్సవమునుజరుపుటకు కావలసినధనమును వసూలుచేయుటకై మండలి సభ్యులను వసూలుచేయవలెనని కార్యసమితివారు విజ్ఞప్తిచేసిరి.

* * *

ఏప్రిలు ౨౦వ తేదిన హైదరాబాదునగరము సుల్తాన్ బజారులో హనుమద్వ్యాయామశాల ... జరిగిన సందర్భమున ప్రొఫెసర్ లక్ష్మీనారాయణనాయుడుగారిచేతను అతని సభ్యులచేతను వ్యాయామ, బలప్రదర్శనములనుచేయించిరి. లక్ష్మీనారాయణనాయుడుగారు జూకమునుండిప్రేక్షకులను తమస్థితికొను ... వెళ్లిరి. ... శ్రీవ్యాకరణం ... మేశ్వరరావుగారు యోగాసనములను ప్రదర్శించిరి. అధ్యక్షతవహించినరాజాగోవిందరావు నేమినస్ గారు వ్యాయామము చాలముఖ్యావసరమని చెప్పిరి. అధ్యక్షులువారు పోటీలో గెలుపొందిన లక్ష్మీనారాయణనాయుడుగారికి బహుమతులను యిచ్చినందుకు కృష్ణస్వామి ముదిరాజుగారు కృతజ్ఞతలను చెప్పిరి.

* * *

నిజామాబాదులో ఏప్రిలు ౨౨, ౨౩, ౨౪ తేదులలో శ్రీయుత వెంకటరావుబార్గావ గారి అధ్యక్షతలోయద్దపూట నిర్ణయించబడియున్న నిజామాబాదుజిల్లా హిందూమహాసభయొక్క మొదటి సమావేశము ఆనోటులలోజరగుటకు అగిపోయినది. మహాసభకు ప్రభుత్వమువారిఅనుమతి లభించలేదని బార్గావగారు "దక్కన్ క్రానికల్" ప్రతినిధికి చెప్పిరి."

... ...

ఆంధ్ర ప్రాంతీయ హిందూ మహాసభ

ఆంధ్రప్రాంతీయ హిందూసభ ... విజయవాడలోజరుపుటకై నిశ్చయింపబడినది. ఈకాన్ఫరెన్సుకు ఆహ్వానసంఘాధ్యక్షులు హైద్రాబాదు వాస్తవ్యులగు శ్రీ బెలబత్తుల్ల్యయ్యగారు. కాన్ఫరెన్సుకు తగుతీవ్రమైనఏర్పాట్లు అతిశీఘ్రముగజరుగుచున్నవి. ఆంధ్రజిల్లాలకొరకై ప్రచారకులయింతలోనే వెళ్ళనున్నారు. కావున ఆంధ్రత్వాభిమానులగు హిందువులందరు తమకు స్వధర్మాభిమానమున్నచో కాన్ఫరెన్సును జయప్రదముగజరుపుటకుతమ సహాయమునీయ గలరని నమ్ముచున్నాను.

వి. వీరభద్రరావు.
ఆహ్వానసంఘ కార్యదర్శి.

సికింద్రాబాదులో ఖాదీప్రచారసంఘసభవారు కూడ ఖాదీసప్తాహమును జరిపించిరి. మూడుచోట్లలో నూలువడకుట ప్రదర్శించబడెను. ఏప్రిలు ౧౭వ తేది ఆదివారమున జనస్థానములో అంకూ రామచంద్రరావుగారి అధ్యక్షతలో బహిరంగసభ జరిగెను. డాక్టరు జయసూర్య, ఆర్. కె. వాసుదేవ మొదలియార్, కె.యస్. వైద్య, శ్యామరావుగారలు ఉపన్యసించి ఖద్దరు ధరించవలెననిరి.

ఖాదీప్రచారసంఘపు సికింద్రాబాదుశాఖ కార్యదర్శి యగు కె. వైద్యనాథన్ గారు బళ్ళలో చదువు పిల్లలు ఎండకాలపు సెలవులను వ్యర్థముచేయక కండెనూలు వడకుటను నేర్చుకొనవలెననియు, కావలసినవారికి నేర్పుటకు తమవద్దకువచ్చినచో వారలకు నూలువడకుటను నేర్పించుటకు ఏర్పాటులను చేయగలమనియు చెప్పిరి.

(దక్కన్ క్రానికల్)

హైద్రాబాదు సంస్థానప్రజామండలి యొక్క కార్యసమితి పోయినవారముగాక అంతకుముందువారములో సమావేశమై నిజాంరాష్ట్రములో ఆహారపదార్థముల స్థితినిగురించి ప్రభుత్వమువారికి మార్గములో సహాయమైన సలహాలిచ్చుటకు ఆహారపదార్థములను పెంపొందించు ఉపాయములను సూచించుటకై ఒక ఉపసంఘమునియోగించబడెను.

మరియు ఆస్థానము ... మండలియొక్క శాఖాసంఘములు ... భూమిపన్నుల ... విద్యాసౌకర్యము, ఋణబాధలు మున్నగువాటివిషయమున ... కష్టములను తెలిసికొని కార్యసమితికి అభిప్రాయములను తెలుపుటకై కోరబడినవి.

... ...

విద్యార్థినుల సమ్మె

(ఒ-వి-) ఖమ్మంమెట్టు, ౧౯-౪-౪౧

ఆంధ్రబాలికా పాఠశాల వార్షికోత్సవానంతరం కార్యనిర్వాహక సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులకు అభిప్రాయభేదములు కలిగి నందున ఉపాధ్యాయులు తమ పదవులకిచ్చిన రాజీనామాలపై పాఠశాలాధ్యక్షులవారు కొన్ని సూచనలను సూచించినందున ప్రధానోపాధ్యాయులు తప్ప మిగతా ఉపాధ్యాయులు తమ రాజీనామాలను ఉపసంహరించుకొనిరి. అధ్యక్షులవారు ఈసంగతి కార్యనిర్వాహక సంఘసభ్యులకు తెలుపరచకుండానే ప్రధానోపాధ్యాయుల వారి రాజీనామాను అంగీకరించిరి. ఈవిషయంపై తమ అసమ్మతిని తెల్పుచు చాలమంది బాలికలు పాఠశాలకు వచ్చుటలేదు.

తాండూరు దుస్థితి

(స్వా-వి-)

లక్ష్మీపురము, ౧౦-౪-౪౧ ఫస

నేను సిద్దిపేటతాలూకాలోని పెక్కుగ్రామాలు తిరిగితిని. మొదలు అలికిన అరిపైర్లు నిలబడిపోయి అంత తర్రబోయినవి. వెనుక అలికిన పైర్లన్నీ మొగిపురుగుతగిలి ఆకలేకుండపోయినవి.

జక్కాపురము గ్రామము:-సిద్దిపేట తాలూకాలో చేరినది. చెరువుక్రింది పొలాలన్నీ విస్తలకింపకుండ ఎండిపోయినవి.

నారాయణరావుపేట సిద్దిపేట తాలూకాలో చేరినది. ఇక్కడ వారి ప్రశస్త స్థలము. ఈపేటలో పెద్ద గడీలు బురుజులు గలవు. దీనికి దాపుననే ముత్తంపేట గడీలుగలవు. ప్రతాపరుద్రుని కాలమందు ఈపేట చాలప్రసిద్ధిగాంచియుండెనట.

ఇచ్చటి జనసంఖ్య దరిద్రించెపల్లెలు కలుపుకొని నాలుగువేలపైనగలదు. టపాసౌకర్యములేదు. గతిమూడుమాసములనుండి పందలపైగా పశువులు చచ్చినవి. ఇంకా విపరీతముగ చచ్చుచున్నవి. గ్రామాధికారులు రిపోర్టుపంపినను పశువైద్యులు వచ్చుటలేదు,

ఈ ప్రాంతమున [illegible] ధోద్యమప్రచారము లేనేలేదు. ఒకపూట [illegible] వరు యువకులనుకలసి ఆంధ్రోద్యమమును [illegible] విశదముగా చెప్పితిని. ఈగ్రామములో, రామభజన, శివభజనలో ముప్ప దిమందికిపైగా వైశ్య, ఇతరయువకులుచేరి వారమునకు రెండుసార్లు భజనచేయుదురు.

ఇచటి చెరువులో నీళ్లుపాలిగా అయిపోయినవి. తూముకుర్తి పయిందూరరేని పయిరిలు కట్టుచున్నారు. పెక్కుగ్రామాలలో విపరీతముగ విషజ్వరములు వచ్చుచున్నవి. నాల్గురోజులకొక సారి జ్వరములు మెండుగావచ్చుచున్నవి. రాబోవు వేసంగి కాలములో పశువులకు నీరునోరికి అవకాశములేదు. మేతలు చాలవు. కటువుకాలము వల్ల చావుతెంపిపోవుచున్నవి. ఈతాలూకా న్యాయాధిపతి - తహశీల్దారు చాలమంచివారని వినుచున్నాను.

ఆంధ్రమహాసభ మెదకుజిల్లా సమితి.

ఈ ౨౦వ ఖుర్దాదు ౧౩౫౦ ఫసలీ సుభాను సం॥ చైత్ర బ॥ ౧౧ శుక్రవారమునాడు పగలు ౧౨గంటలకు సంగారెడ్డిలో జిల్లాసంఘకార్యాలయమున నిజాం రాష్ట్రాంధ్రమహాసభ అధ్యక్ష ఎన్నిక స్థాయిసంఘసభ్యుల ఎన్నికకై ప్రతినిధుల సమావేశము నిశ్చయించబడినది. కావున మెదకుజిల్లా పక్షమున ఎన్నుకోబడిన ప్రతినిధుల పట్టిక ౭-౭-౫౦ తేదినాటి గోలకొండ పత్రికలో ప్రకటించబడినది. ప్రతినిధులైనవారు సమావేశమున పాల్గొని ఎన్నికలలో తమ విలువగల ఓటును ఇవ్వగలరని కోరుతున్నాము.

కార్యాలయము సంగారెడ్డి ౧౬-౭-౫౦. } జి. రామారెడ్డి,వకీలు. వెంకటరాజేశ్వరరావు కార్యదర్శులు.

పగలు పండుకొనే ఈతచెట్టు

(ఒ-వి-)

అత్రాఫ్‌బల్దా జిల్లా షాద్‌నగర్ తాలూకాలో [illegible] అనుగ్రామపు 'శివారువాగులో' ఒకయీతచెట్టు సూర్యోదయము మొదలుకొని సూర్యాస్తమయము వరకు పూర్తిగా భూమిపైన పండుకొనును రాత్రి ౧౦ (గం)లనుండి సూర్యోదయమువరకు పూర్తిగా లేచినిలుచుచున్నది ఈరీతిగా ఒకనెలనుండి జరుగుచున్నది. ఈ చెట్టు సుమారు ౫॥ ౧౩ మైళ్ల యెత్తు వుంటుంది.

నల్లగొండ ఆర్యసమాజ వార్షికోత్సవము

౨౫ ఖుర్దాదు ౧౩౫౦ ఫ. సుభానుసంవత్సరము చైత్రబ౧౧ శుక్రవారమునుండి ఆదిత్యవారము వరకు క్రిందివిధముగ ఉత్సవము జరుపబడును:-

శుక్రవారము ఉదయము ౭ గం॥ ఈశ్వరప్రార్థనము,హవనము, ౧౦గం॥ నాయకులకు స్వాగతము, ౧౧గం॥ దీనులకన్న దానము, సాయంత్రము ౬॥ గం॥ భారతమాతకీర్తనము, ౧౦గం॥లవరకు భజనోపదేశము.

శనివారముదయము ౭ గం॥లకు హవనము, ఉపదేశము, "౧౧గం॥ దీనులకన్నదానము, ౬॥ గం॥ శ్రీవినాయకరావుగారి ఉపన్యాసము.

ఆదిత్యవారము-ఉదయము ౭గం॥ హవనము, ఉపదేశము, ౧౧గం॥ దీనులకన్న దానము, సాయంత్రము ౬॥గం॥ శ్రీ పండితకేంద్ర గారిఉపన్యాసము ధన్యవాదము.

పైఉత్సవమునకు శ్రీ పం॥ వినాయకరావు, శ్రీ పం॥నరదేవశాస్త్రి వేదతీర్థ, శ్రీపం॥కేంద్ర, శ్రీ పం॥రామచంద్ర, శ్రీ పం॥ప్రహ్లాద, శ్రీపం॥ జోగానరసింహరావులు విచ్చేయ నున్నారు. పిదప నల్లగొండఆర్యసమాజ వార్షికసభ అయినపిమ్మట మిర్యాలగూడెము, సూర్యాపేట, ఖమ్మమమెట్టు ఉత్సవములకువెళ్లి హైదరాబాదు జేరుదురు.

బి. ఆర్. నటరాజు.
ఉపమంత్రి, ఆర్యసమాజము, నల్లగొండ.

హైదరాబాదులో

భానామతి: మరియు తదితర జాడ్యములు మొక్క చికిత్స ప్రబలించు నపుంసకత్వమునకు అద్భుతమైన చికిత్స త్వరితమైన ఫలము కొరకు ప్రొఫెసర్ రహమత్ జమీందారు, జ్యోతిష్కుడు ఎం. యచ్. ఓ. గారితో సంప్రదించండి మరియు వి. పి. ద్వారా మూడుప్రశ్నలకు ప్రత్యుత్తరము లు తెప్పించుకొనుడు. ప్రశ్నల ఫీజు రెండు రూపాయిలు మాత్రమే.

చూచేవేళ [illegible]

పతా:—

మహబూబుకీ మేహెంది మొహల్లా,
ఇంటి నెం. ౧౩-౨-౨, హైదరాబాదు-దక్కన్.

Khan and sons

ఇనాం
శక్తిగలిగి క్షేమంలముతో నిరాటిలేని సంతోషమైన జీవితమునకు దారి.
మదన మంజరి ఫార్మసి.
184 చైనాబజార్, మద్రాసు

జీజిల్లా — ఇ మ్మాది బడి పంతుళ్ల అవస్థలు

నేను కరీంనగరజిల్లా - అంటటను ఆంధ్రోద్యమ ప్రచారార్థము తిరిగితిని. అక్కడి బడిపంతుళ్ల అవస్థలు కన్నారజూచితిని. పాపము పంతులకు నెలకు మూడురూపాయలుమాత్రమే. ప్రస్తుతము ఒక చీరధరయే ౧౧ రూపాయలు అగుచున్నది.వీరితిండి ఎట్లు; గుడ్డలెట్లు, పెండ్లిపిల్లల గతి ఏమి?

సర్కారువారు వీరికి సహాయమని పదిరూపాయలిచ్చుచున్నారు గ్రామస్థులు సర్కారువారే యని ఒక్కపైసఅయిన ఇవ్వరు. బడిపంతులు రైతుల నడిగిన, మాపిల్లలకు చదువునేర్పుమని పిల్లలను ఎట్లకాపుకుటోలుదురు. పాపము పంతులు పిల్లలను, పిల్లవాళ్ల తలిదండ్రులు చుట్టిచూచి ఏమిచెయ్యను న్నాడు! పిల్లలు లేకున్న బడిలేపోవునని పిల్లలనుబలవంతముగా లాగుకొనివచ్చి చదువు చెప్పుచుందురు.

ఇమ్మాదిబడితిరిగొంటువుండును. అధ్వాన్నమైన ఎవరు ఉచితముగ ఇల్లు ఇచ్చెదరు? యుద్ధపు కలిపుకాలములో దయామయులగు ప్రభుత్వమువారు చిన్న ఉద్యోగులందరికి, చపరాసీలు, గ్యాంగుమాన్లను మొదలుకొని పోలీసుకానిస్టేబుల్, నౌకర్లవరకు "గిరానిఅలవెన్సు"అని ప్రతివానికి నాలుగు రూపాయలు ఎక్కువచేసినారు. అట్లుయినను వారి జీతము మస్తుగను గానే గడచుచున్నది. నేటికాలములో ప్రతివానిపుణ్ము సామాన్యజీవనముగ పెరుగుటకు నెలకుపది, పండ్రెండురూపాయలు అవసరము ఈమున్సిఫుకాలమందు దీనవస్త్రాభిదూపంచున్నవాల బాధపడుచున్నారు. వీరికి తపాలాలు కలవు. ప్రయాణాఖర్చులు దొరకవు. వస్త్రము ఖర్చులు జీతములోనుంచే పెట్టవలయును. టపా ఖర్చుగూడ వీరే భరించవలయును. ఈపూతికాలమందు జ్వరమువచ్చిన ఎందులకగునో? వీరు భార్యాపిల్లలను పోషించజాలకున్నారు. దయామయులగు ప్రభుత్వమువారు టీచర్లపైననుల నెత్తిన వీరికి అంతవరకు గిరాని ఇప్పించగలరని బడిపంతుళ్ల రాత్రింబగళ్లు దేవుని ప్రార్థించుచున్నారు.

ఎన్: భూపతిరెడ్డి

ఆంధ్రమహాసభ-ఆంధ్ర శబ్ద నిర్వచనము

ఆంధ్రమును మాతృభాషగా గల యాంధ్రుల సర్వతోముఖాభివృద్ధికే ప్రధాన లక్ష్యముగా నిడుకొని ఆంధ్రమహాసభ స్థాపించబడియుండునని నా తలంపు. కాని, కొంతకాలమునుండి ఆంధ్రశబ్దనిర్వచనములో పరివర్తనము కలిగి అభిప్రాయభేదములకు అవకాశమేర్పడినది. అసలు ,ఆంధ్రోద్యమమూలసిద్ధాంతముతోనే ముప్పువాటిల్లు దుస్థితిసంభవించుసూచన లగుపడుచున్నవి.

"ఆంధ్రమును మాతృభాషగాగల యాంధ్రులెల్లరు సభ్యులుగాచేరవచ్చును"అను నియమస్థానమున "ఆంధ్రప్రాంతీయులెల్లరు సభ్యులుగా చేరవచ్చును."అను నిర్వచనమెప్పుడాత్రయించినదో అప్పుడే ఆంధ్రభాషకు, ఆంధ్రసంస్కృతికి, ఆంధ్రత్వమునకు కత్తిపెట్టు తగిలినది.

ఆంధ్రప్రాంతీయు అంధ్రేతరులకు, తమసంఘ స్మృతికి సాధనములగు, తమస్వభావ్యములు, స్వస్థానసంస్థలు ప్రత్యేకముగ నుండనేయున్నవి. వారి నుద్ధరించుబాధ్యత ఆంధ్రులపైనొరగ లేదు. అన్యులకంటెవెనుకబడియున్న ఆంధ్రుల ఔన్నత్యమునకు సర్వశక్తులునియోగించి, తీవ్రకృషిసల్పిన,ఆంధ్రేతరులనుద్ధరించవలసిన బాధ్యత [illegible] నా యభిప్రాయము.

"ఆంధ్రప్రాంతీయు లెల్లరు సభ్యులుగా చేరవచ్చును"అను నియమము మేర్పరచినప్పుడు, యితరప్రాంతీయాంధ్రులగతి యేమికావలెనో, తెలియుటలేదు.

[illegible]

ఇదిగాక, మహాసభలో [illegible] లు కొందరుప్రవేశించి, [illegible] ఉపయుక్తముగనుండక నిరుపయోగమని [illegible]

అనవసరముగా ని "ఆంధ్రప్రాంతీయులెల్లరు మహాసభలోచేరవచ్చును"అనుదానిని, "ఆంధ్రమును మాతృభాషగాగల యాంధ్రులెల్లరు అర్హులుగా

పరిగణించబడుదురు."అని మార్చి, ఆంధ్ర శబ్దనిర్వచనములోని యవకాశములను, అంతమొందించి ఆంధ్రులలో అంకురించిన అందోళనను, అశాంతిని, ఆమూలముగనంతరింపజేసి, ఆంధ్రభాష, ఆంధ్రసంస్కృతి, ఆంధ్రత్వము పెంపొందుటకు సకలశక్తుల కేంద్రీకరించి, ఆంధ్రులలో [illegible] సాహసముతో కలిసిపించి, ఆంధ్రులకు సేవచేయ మానసము నెరవేర్చదగు గాక,

ఆకుల, రాజయ్యగుప్త
తిరుమలగిరిబజారు.

పెండ్లి

తెనుగు నాటకములు

[శ్రీ సు. ప్రతాపరెడ్డిగారు]

(ఇది హైద్రాబాదు రేడియోలో చదువబడినది.)

సంస్కృతములో ఇంచుమించు 2000 ఏండ్ల నుండి మంచిమంచి నాటకాలు వ్రాయుచూవచ్చిరి. నాటకములో నాట్యము, అభినయము, సంగీతము, చాలా అవసరము. అందుచేత నాట్యశాస్త్రము, సంగీతశాస్త్రము, చాలా పెరిగిపోయెను. భరతనాట్యము అందుచేతనే ప్రసిద్ధిపొందినట్టిది. సంస్కృతనాటకాలలో శ్లోకాలు, సంభాషణలలో వచనము వ్రాయుచుండిరి. కాని వచనములలో వ్రాసినభాగాలలో సంస్కృతమేకాక ప్రాకృతమునుకూడా వ్రాసిరి, కొందరు పూర్తిగా ప్రాకృత భాషలలోనే కొన్నినాటకాలు వ్రాసిరి.

తెనుగు ప్రాకృతభాషలలో ఒకటి. ...

యుద్ధాత్పూర్వముకంటె అరింత లెక్కువ ధర

బెంగాలులో బియ్యముయొక్క స్థితి ...

స్థానిక వార్తలు

(మాకు వచ్చిన తెరువాయి)

వాటాల ధరలను పెంచు చర్యలు

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి హెచ్చరిక

హైదరాబాదు(దక్కను), ఏప్రిల్ ౨౫ పరిశ్రమలసంబంధములైన కంపెనీల వాటాల ధరలనుపెంచుచర్యలను సహించమని హెచ్చరిక చేయుచు, మ.ఘ.వ. నిజాం ప్రభుత్వమువారొక ప్రకటనలో ఈక్రిందివిధముగ తెల్పినారు:—

హైదరాబాదులో ఈమధ్యలో రిజిస్టరు చేయబడిన కంపెనీలు, ముఖ్యముగా ఇటీవలనే ప్రవేశపెట్టబడిన కొత్తకంపెనీల వాటాలలో విపరీతమైనవృద్ధిని ప్రభుత్వమువారుఆసక్తితో గమనించుచున్నారు. జాగ్రత్తగా పరీక్షించినతర్వాతధరల లో వృద్ధికి ప్రధానహేతువు కాదనెను కొందరు పడి ధరలనుపెంచువారిచర్యలేనని ప్రభుత్వమువారికి నమ్మకముకలిగినది. అట్టిచర్యలవల్ల అధికముగ అనేకులకు అనవసరమైననష్టములు కలుగుచున్నవి. మేలు చాలకొద్దిమందికిమాత్రమే కలుగగలదు. దీనివల్ల హైదరాబాదు ప్రజలలో ధనమును పరిశ్రమలకు పెట్టుబడిపెట్టుఅలవాటుకు నష్టమువచ్చుచుండగలదు. హైదరాబాదులో పరిశ్రమల అభివృద్ధికి యుద్ధమువల్ల చాలప్రోత్సాహముకలిగినది. కాబట్టి పైచెప్పినట్టివిపరీతచర్యలు ఇట్లే సాగించబడుచున్నచో ప్రభుత్వము ఈ దు ష్ఫలము కలిగింపకుండ అవసరమైన చర్యను తీసికొనవలసివచ్చును."

(అ. ప్రె.)

జనార్దనరావు దేశాయి, జి. రామాచారిగారలు నిజాంరాష్ట్రీక గ్రామీణ మహాసభవారు ఏప్రిలు ౧౩వ తేదిన సుబ్బయ్యగారితో రాయచూరు జిల్లాలోని పల్లెలు పర్యటించి చుట్టుపట్ల గ్రామములలో పంటలు నష్టమైనందున రైతులకు సహాయము చేయవలసినదని విన్నవించు కొనిరి. సూబేదారుగారు వారుచెప్పినదానిని శ్రద్ధతో విని, అవసరమైనదానిని చేసెదమని చెప్పిరి.

* * *

౧౧—౪—౪౩ తేదిన సికింద్రాబాదు మహబూబు కళాశాల ప్రధానాచార్యులగు మ.రా.రా. శ్రీ వాదిరెడ్డి హనుమంతరావు బి.ఏ.ఎల్.టి. గారు ఈసంవత్సరములో కళాశాలనుండి విశ్రాంతి నొందబోవుచున్నందున ఏతత్కళాశాలా విద్యార్థులందరును గొప్పసన్మానమునుజరిపిరి. ఛాత్రసమితి వారి పాదములకు నమస్కారము అర్పించెను. కనక ఖచితపత్రికయందు అభినందనపత్రము సమర్పించబడెను. పంకు వెన్నెలలోని వన్నెచిన్నెలవలె ప్రధానాచార్యుల వారివాత్సల్యమును విద్యార్థులు స్మరించిరి. విద్యయే వినయమున్ననాడే విద్యార్థిలోకము విశ్వవిఖ్యాతముగాగలదనియు, విద్యార్థులు దేశసేవకు సిద్ధముకావలెనని భాషించిరి. వారు మాటిమాటికిని వక్కాణించిరి. తనపవిత్ర నిర్మలహృదయముతో విశ్వమానవ సేవయందర్పించినవారే కృతకృత్యులగుదురనియు, భగవంతుడు సంతోషించుననియు ఉపదేశించిరి. ప్రప్రథమమున ఏతత్కళాశాలా భవన నిర్మాతలను, ఏతత్ స్థాపకులను స్మరించిరి. అంత్యమున శ్రీ సత్యనారాయణగారి యాధ్వర్యమున విద్యార్థులచే ప్రదర్శించబడెను. వారువ్రాసిన సన్మానగీతము అను జరుపబడెను. ఈసభకు మ.రా.రా. శ్రీ వేంకటరామారెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

* * * *

పూర్వము అసిస్టెంట్ గ్యాలిజా యింజనీరుగ నుండిన మీర్ హసన్ అలి అనువారికి ఆరునెలల కారాగారవాసమును విధించిరి. సికింద్రాబాదు మేజిస్ట్రేటుగారు ఈ వార్త వెలువడినది. సికింద్రాబాదు ఇంజనీరుగా పనిచేయుచుండిన ఆయన కొంత మొత్తము అపహరించిరని విచారణ జరిగెను. ఏప్రిలు నెలలో విచారణ ముగిసినది. సాక్షులు ఆయనకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చిరి. పోలీసులు నేరము రుజువుచేసిరి. వాదించిన వకీలు ఆయన నిరపరాధియని చెప్పెను. న్యాయమూర్తిగారు నేరము రుజువైనదని నిర్ణయించి శిక్ష విధించిరి. ఈ విషయము ఇంకను జరుగుచున్నది.

Khan and Sons

చందా వివరాలు
సం॥రము చందా ౭ పాకి రూపాయలు
ఆరు నెలలకు „ ౩-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సం॥నం నాల్గు కల్దారు
విడి పత్రిక ౦-౧-౨
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 17 — No 96 | Published on every Monday and Thursday Hyderabad Dn | 26-4-1943

౨౦౦౦౦ మంది నిర్బంధము

శ్రేయము!

—

స్వఫలితము

—

శ్రీశవ తల్వాడేఅనువారిని భారత దేశరక్షణ నియమాలలో ౨౬-వ నియమమునను సరించి నిర్బంధంలో నుంచుటకు గావించినప్రభుత్వాజ్ఞను కొట్టివేయవలసినదిగ ఆజ్ఞాపించుమని బొంబాయి హైకోర్టువారి కోరగా హైకోర్టువారు క్రిమినల్ ప్రొసీజరుకోడులోని ౪౯౧-వ దఫానను సరించి ఆకోరబడినట్టి ఆజ్ఞనుచేయుటకు నిరాకరించిరి. దానిపై ఢిల్లీలో ఫెడరల్ కోర్టులో అప్పీలు జరిగెను. ఆఅప్పీలు విచారణపూర్తి యైనతర్వాత ప్రధానన్యాయమూర్తియగు సర్ మారిస్ గ్వయర్ గారు ఏప్రిలు ౨౨వ తేదీన తీర్పు నిచ్చిరి. అందులోనారు భారత దేశరక్షణ నియమాలలో ౨౬-వ నియమము యొక్క యిప్పటి స్వరూపము శాసనసభవారు కేంద్ర ప్రభుత్వమున కొసగి యుండిన అధికారము ల హద్దుమించిపోయినందువల్ల అనియమము చెల్లనేరదని తీర్పు నిచ్చి — ఈక్రొత్త తీర్పుప్రకారము శేశవ తల్వాడేగారి దరఖాస్తునుగురించి విచారణ జరుపవలెనని హైకోర్టును సూచనచేసిరి. ప్రధాన న్యాయమూర్తిగారు తమతీర్పులో భారత దేశమందున్న సార్వభౌమునిప్రజలలో అనేకుల స్వాతంత్ర్యమును బాధకలిగించునట్టి నిజముగా బాధకలిగించిన ఇట్టి అసాధారణాధికారములు ఇదివరలో కంటె ఎక్కువ విశదముగా నిర్వచించబడునట్లు ఎక్కువజాగ్రత్త వహించవలెననియు, అట్లుచేసిన చో శాసనాధికారమునకు లేకుండ వ్యక్తులునిర్బంధించబడుట సాధ్యమైనంత తక్కువగుననియు, నిర్బంధించుటకు ఆజ్ఞనుచేయుటకుపూర్వము సరిగా విచారణ ముచే ఆయాజ్ఞ చేయబడెనో తెలుపవలెననియు చెప్పిరి. ఎవరుగాని ఏమైనను ఇకముందుచేయవచ్చునని ప్రభుత్వము తలచుచున్నదను కారణముచేగాని, లేక అతడు అట్టి పనిని చేసేవాడని ప్రభుత్వము తలచుచున్నదను కారణముచేగాని- ఎవరినిగాని నిర్బంధములో నుంచుటకు అధికారము లేనేలేదనియు, సహేతుకములైన ఆధారములవల్ల అతడు అట్టిపనిని చేయబోవుచున్నాడను అనుమానముండుట ముఖ్యమనియు తీర్పులో సూచించబడినది.

* * *

భారత దేశరక్షణ నియమాలలోని ౨౬-వ నియమముక్రింద నిర్బంధమునకు గురియగుచున్నవారల సంఖ్య ఇపుడు ౨౦౦౦౦ దాటవచ్చునట. వారిలో గాంధిమహాత్ముడును, కాంగ్రెసు కార్యసమితిసభ్యులును చేరియున్నారట.

ఇండియా ప్రభుత్వములో శాసననునుసరించిన విషయములలో పండితులైనవారలు ఇపుడు కర్తవ్యమునుగురించి ఆలోచించుచున్నారు. ఇపుడు సూచించబడినట్టి లోపములను తొలగించుటకై వైస్రాయిగారు ఆర్డినెన్సును చేయవచ్చుననియు ఆర్డినెన్సు ఇపుడు ఆదేశరక్షణ నియమావళిలోని ౨౬-వ నియమముప్రకారము బంధితులైనవారలను కూడ వర్తించునట్లు చేయబడవచ్చుననియు అసోసియేటెడ్ ప్రెస్‌వారికి తెలియుచున్నది.

* *

స్పెషల్ క్రిమినల్ కోర్టుల

ఆర్డినెన్సు చెల్లదు

—

కలకత్తా హైకోర్టుతీర్పు.

కలకత్తా హైకోర్టులో ప్రధానన్యాయమూర్తిగారి అధ్యక్షతన స్పెషల్ బెంచివారు నేడు ఒక కేసులో తీర్పునిచ్చుచు నిందితులపై స్పెషల్ క్రిమినల్ కోర్టులకుగల అధికారమునుగురించిన ౧౯౪౨ సంవత్సరపు ౨వ ఆర్డినెన్సులోని ఏర్పాటులు చెల్లవని చెప్పిరి.

బనోరిలాల్ శర్మ, మరికరమంది, జెస్సూరునకు చెందిన పోలీసు కానిస్టేబిల్లు తమను భారతదేశ రక్షణ నియమాలక్రిందను, భారతీయశిక్షాస్మృతిలోని కొన్ని సెక్షనుల క్రిందను జెస్సూరు స్పెషల్ మేజిస్ట్రేటు ఒక్కొక్కరికి విధించిన రెండేండ్లకఠినకారాగారవాసశిక్షపై అప్పీలు చేయుగా పైతీర్పునీర్పు చెప్పబడెను.

స్పెషల్ బెంచిలోని అధికసంఖ్యాకులైన న్యాయమూర్తుల అభిప్రాయములో ప్రస్తుతపు కేసులో విచారణచేసిన న్యాయాధికారులకు అట్టివిచారణాధికారము లేనందున, ఆకోర్టువారు ఇట్టినిందితులకు విధించినశిక్షను తొలగించవలెనని ప్రధాన న్యాయమూర్తిగారు ఆజ్ఞాపించిరి. కానిఅనిందితులను తిరిగి అరెస్టుచేసి సాధారణ న్యాయస్థానములలో విచారణ జరిపించవచ్చుననిరి.

ఫెడరల్ కోర్టులో అప్పీలు చేసికొనుటకు అనుజ్ఞయొసగ బడినది.

—

గద్వాల

—

(స్వ.వి.)

గద్వాలలో చేపల షికారి

గద్వాలనగరమునకు ౩ మైళ్ళ దూరములో కృష్ణానది పారుచున్నది. యెండకాలమున నది యెండిపోయినప్పటికిని, నదిలో అక్కడక్కడ మడుగులలో లోతుగ నీరుండును. యీ మడుగులలో చాలా పెద్దచేపలుండును. యిక్కడ చేపలషికారి చేయుటకు సంస్థానమువారు తగుయేర్పాటులనుజేసియున్నారు. కాబట్టి హైద్రాబాదునుండి గొప్పగొప్ప ప్రముఖులు యిక్కడికి చేపలషికారికి వచ్చెదరు. యీ ఒక్కనెలలో గానే (౧) మగరబిపాసోలు అనగా గండిపేట నవ్వాబుగారు, (౨) అహమదు అలీఖాన్, నాయబ్ నాజిమ్ అహ్మారి, (౩) నవ్వాబు ౧౨ షీకారుద్దీన్‌ఖాన్ (మెయినుద్దవులా గారి కృతియుకొమారుడు) వచ్చియుండిరి. వీరందరికి సరఫరా చేయుటములో మా తాలూకాదారుగారు చాలాశ్రమను తీసికొనిరి. కానియిప్పుడు మళ్ళి, ఖాజాఅబ్దుల్ అజిజగారు మాల్వీగులాంమహమ్మదు ఖురేషిగారుగూడ చేపలషికారి కొరకై రానున్నారని తెలియుచున్నది.

(శ్రీ) మహారాణిగారు

హైద్రాబాదుకు వెళ్ళిరి

మహారాణిగారు, గద్వాలనువిడచి యిప్పుడు హైద్రాబాదుకు వెళ్ళియున్నారు. అక్కడ తమ చిన్నమనుమడైన శ్రీ భరతరాంభూపాల్ బహద్దూరు గారు జబ్బుపోసి కష్టపడుచున్నారని తెలిసి వెళ్ళియున్నారు. యిప్పుడు శ్రీ రాజకుమారులవారు బాగుగ నున్నారని తెలియుచున్నది. త్వరలోనే శ్రీమహారాణిగారు ముగ్గురు రాజకుమారులతోసహా గద్వాలకురానున్నారని తెలియుచున్నది. యీసంవత్సరం శ్రీ రాజకుమారులు యెండకాలమంతయు గద్వాలలోనే గడిపెదరు.

లింగంబావిని ఖాళీచేయుట

లింగంబావి చాల గొప్పబావి. ఇదిగద్వాల గ్రామములో మధ్యనున్నది. దీనిలో వేలవేలుజనులు మంచినీరుత్రాగుదురు. యిది శ్రీ రాజా సోమనాద్రిగారి భార్యయైన లింగమ్మగారు త్రవ్వించినది. యిప్పటికి ౧౫౦ సంవత్సరములక్రింద పూడిక తీసి వేసియుండిరి. ఇప్పుడు మళ్లీప్రజల సౌకర్యార్థమై శ్రీ మహారాణిగారు యీబావిని ఖాళీచేసి, పూడికతీసి, పాటాషియంపుటకలుపవలయునని శ్రీ తాలూకాదారుగారికి ఆజ్ఞాపించిరి. యీపనిని తాలూకాదారుగారు కారణాంతరమున హైద్రాబాదుకు వెళ్ళుచుండుటచే యిక్కడ లోకల్‌ఫండు మొహతెమీముగారైన శ్రీయుత నరసారెడ్డిగారికి మపురుచేసిపోయినారు. శ్రీయుత నరసారెడ్డిగారు తదాజ్ఞానుసారము యీబావిని పూర్తిగ బాగుచేసి మంచుగూడకలిపినారు. కాబట్టి యీనీళ్లు త్రాగుటకు చాలబాగున్నవి. యిందుకుగాను సుమారు ౩౦౦రూపాయీలు ఖర్చులయినవి. యీ బావికి గలపూట చాల అద్భుతమైనది.

గల్లా నిగరాని

గల్లానిగరాని గడబిడలవల్ల యిక్కడి షాహుకారందరు ఒకసంఘముచేసి, సంఘముపక్షమున రూపాయికి ౧౫ సేర్లుజొన్నలు, ౧౨ సేర్లు కొర్రలు అమ్ముటకు యింతెజాంచేసినారు. యీపని చేసినందులకు శ్రీ తాలూకాదారుగారు పోలీసు మొహతెమీముగారు, పోలీసుపటేలు వెంకటరెడ్డిగారుయెంతయు ప్రశంసనీయులు. యిందుచేబీదలైనవారందరు చాల సుఖపడిరి.

—

పోయినవారపుగాత అంతకుక్రిందివారము జాగీర్దారుల సంఘముయొక్క కార్యనిర్వాహక సమితివారు సమావేశమై ఈరాష్ట్రమునందంతటను ధాన్యముల నమ్మకాలను, అమ్మకమునకు ఏర్పరచు విషయమై జాగీర్దారుల సంఘముయొక్క కార్యదర్శి యగునవాబ్ మహమ్మద్ అస్కారీగారు గావించిన విజ్ఞప్తినిగురించి ఆలోచించిరి. అట్టివిక్రయశాలల నేర్పాటుచేయుటకు ఉపాయములనాలోచించుటకై ఒకకమిటీ ఏర్పాటుచేయబడెను. చౌకదుకాణాలఏర్పాటుకై రూ౨౦౦౦౦లవిరాళముల నిచ్చినందుకు నవాబుకమాల్ యార్ జంగు బహదరుగారి ఔదార్యమును కొనియాడుచు కృతజ్ఞతాతీర్మానముచేయబడెను.

జాగీర్దారులసంఘమువారు ఏర్పాటుచేసెడి ధాన్యములఅమ్మకాలేగాక ప్రతిజాగీర్దారు తమ జాగీరులలో సైతము యిట్టివిక్రయశాలలను ఏర్పాటు చేయవలెనని యీతీర్మానము కోరుచున్నది.

* * * *

హిందూ ముసల్మానుల

ఐకమత్యమునకై విజ్ఞప్తి

—

హైదరాబాదులో జాతీయ వారము

హైదరాబాదు(దక్కన్)నగరములో ఏప్రిలు ౧౩వ తేది మంగళవారమునాడు హైదరాబాదు ఖాదీప్రచారసంఘమువారు జాతీయ వారోత్సవము లసందర్భమున డాక్టర్ లతీఫుసయీదు గారి అధ్యక్షతన సభ జరిపించిరి.

మొదట కే.శే. బేగం అజాదుగారిని గురించి విషాదతీర్మానమును అందరునునిలుచుండి ఆమోదించిరి. తర్వాత ఉపన్యాసాలుజరిగెను. పండిత నరేంద్రజీగారు హిందూముసల్మానుల భేదములు బ్రిటిషుప్రభుత్వముచే కల్పితములైనవనిరి. డాక్టరు జయసూర్యగారు నైర్మల్కీలు ఇక్కడికి వచ్చి ఆహారపదార్థములను ఎక్కువధరలకు ఖరీదుచేయుచు స్థానికులకు చిక్కు కలిగించుచున్నారని యీచిక్కును వెంటనేతొలగించవలెననియు చెప్పిరి. వెల్దుర్తి మాణిక్యారావుగారు మద్యపాన దోషములను తెల్పిరి. ఖాదీప్రచారసంఘకార్యదర్శి మగనలాల్ చతుర్వేదిగారు తమ సంఘముయొక్క యాజమాన్యమున గతసంవత్సరములో రూ౫౨౨౦౦-౩-౬ల విలువగల ఖద్దరుబట్ట తయారు చేయించబడెననియు రూ౨౪౧౪౩-౭-౨ల ఖద్దరు బట్ట అమ్మకమయ్యెననియు చెప్పిరి. ఇంకను నివేదికలోని ఇతరవిషయములు తెలుపబడెను.

హరిభాల్ వ్యాఘ్రేగారుఅస్పృశ్యులనుగురించి చెప్పిరి. ఇపుడు బొంబాయిలో కాంగ్రెసు తీర్మానమునకు ప్రతికూలముగా కాంగ్రెసును ముస్లింలీగును సమాధానమునకు రావలెనను శ్రద్ధకలిగి నట్లు కనుపడుచున్నదనిరి. కాంగ్రెసు తాను హిందూ సంస్థనని ప్రకటించుకొనవలెనని కోరిన జిన్నాగారు ఇపుడామాటవదలి, ముసల్మానులకు స్వయంనిర్ణయపుహక్కునిచ్చునట్టి ఏరాజకీయపక్షముతోగాని సహకారము చేసెదనని చెప్పుచున్నారనిరి.

జి. రామాచారిగారు నిజాంరాష్ట్రములో హిందూ ముసల్మానుల ఐకమత్యమునకై చేయబడిన ప్రయత్నములను, అవి విఫలములైనవిధమును తెలిపిరి. కె. యస్. వైద్యా, నరసింగరావు, నవాబు బహదర్ యార్‌జంగ్ బహదూర్, అక్బరలీఖాన్‌గారలు సంభాషణలను జరుపుచున్న రోజులలో రాజ్యాంగ సంస్కరణలనుగురించిన అయ్యంగారి కమిటీ నియోగించబడెను. అప్పుడు అక్బరలీఖాన్, కె. యస్. వైద్యగారలు దానిలోచేరిరి అందువల్ల జరుగుచుండిన ఐక్యమత్య సంభాషణలు మధ్యలో ఆగిపోయినవి. మరల అసంభాషణలు నవాబ్ బహదర్ యార్‌జంగ్ బహదర్, నరసింహారావుగారల, మధ్యసాగినవి. కాని సర్ అక్బర్ హైదరిగారి జోక్యమువల్ల అవికూడ ఆగిపోయిన

భూమిపన్ను

బరాయిందాలు

—

వర్షము లేనందువల్ల గుల్బర్గా, రాయచూరు జిల్లాలలో కొన్ని తాలూకాలలో ఈక్రిందివిధముగా రూ౪౫౦౩౬౫-౨-౧లు బరాయిందా ఉంచబడినది.

తాలూకా	పూర్తి బరాయిందా	పగం బరాయింగా
పేరు	రూ. అ. పై	రూ. అ. పై
మాక్తాల్	౬౫౭౮౦-౧౧-౩	౧౫౬౯౯-౧౪-౧౧
లింగ్సుగూరు	౬౯౦౦౫-౧౦-౫	౨౨౫౫౪-౧౪-౨
సింధనూరు	౧౨౯౯౯-౩-౦-౦	
కుష్టగి	౧౯౧౧౨-౩-౦	౨౩౫౮౪-౪-౦
గంగావతి	౯౯౩౭౯-౦-౫	౫౩౬౦-౧౪-౨
గుల్బర్గా	౨౧౫౦౯-౨-౦	
జేవర్గి	౧౧౭౧౩-౧-౧౧	౫౬౧౧-౭-౮
షోరాపూరు	౧౪౯౦౬-౭-౨	౫౦౬ - ౭-౮

ఖాల్సేతర గ్రామాలలోకూడ యిట్టి బరాయిందాలు నిచ్చునట్లుచేయుటకు యత్నము జరుగుచున్నది.

—

వని రామాచారిగారు చెప్పిరి. హిందూనాయకులు ఒక విజ్ఞప్తినిపంపించి ఒకస్థిరమైన సమాధానమునకు రావలెనని శ్రద్ధగలిగియుండిరి. సర్ అక్బర్ హైదరిగారు అనవసరములైన పత్రములను ప్రభువుగారికి చూపవలెననుచుకోరిరి. తర్వాత ఏమయినది తెలుపబడలేదు. ఇటీవలనే వైద్యాగారును, నరసింగరావుగారును, నవాబ్ బహదర్ యార్ జంగ్ బహదర్ గారితోను అబుల్ హసన్ సయ్యదలీగారితోను సంభాషణలు జరుపుచుండిరి. ముసల్మానులు హైదరాబాదు సంస్థానమును ఇస్లామీ రాజ్యమను మాటను వదలవలెననియు తాముపరిపాలక జాతివారమను భావమునుకూడ వారలు వదలవలెననియు, హిందువులు తాము అధికసంఖ్యాకులమను భావమును వదలవలెననియుమున్నగు అంశములనుగురించి చర్చలు జరుగుచుండెనని రామాచారిగారుచెప్పిరి. ఈ అంశములు ఒప్పుకొనబడినచో, ఉభయపక్షములకును రాజకీయైకమత్యము కుదురుటకు ఇట్టి పెద్దఆటంకముగాని ఉండజాలదని రామాచారిగారు చెప్పిరి.

... ...

హైద్రాబాదు మద్యపాననిరోధసంఘమువారిచే హైద్రాబాదు నగరములో వేర్వేరుచోట్ల ఏర్పరచబడిన కాలనీలలో ధర్మవైద్యశాలలను అనేక చోట్లలో ఏర్పాటు చేయునట్లు కనబడుచున్నది.

... ...

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.;